# బలి

"ఈ యేటి సంబరాలకు ఎన్ని కొదాలు (బలి పశువులు) వచ్చాయి వీరన్నా...?" అడిగాడు గోవిందరెడ్డి

"నిరుటికంటే తక్కువే వచ్చాయి దొరా .!" చెప్పాడు వీరన్న

"ఆ తొలుసూరుపల్లె మల్లేశం నాయుడు యేటపోతు ఈ యేడు రాలేదు దొరా !" చెప్పాడు తవిటయ్య

"అదేమిటీ?" మల్లేశం చచ్చిపోయినంత మాత్రాన ఈ యేడు యేటపోతు వేయటం మానేస్తారా ఆ గ్రామ ప్రజలు ? సరే దాని సంగతి తరువాత చూద్దాం మరి ఆ నీలాపురం సంగతి ఏమైందీ ?" అడిగాడు గోవిందరెడ్డి

"వాళ్ళు ప్రతి యేడు ఒక మేకపోతు, ఒక గొర్రెపోతూ యేట వేసేవారు ఈ యేడు ఒక్క మేకపోతే తెచ్చారు దొరా !" చెప్పాడు అసిరిగాడు

"వాళ్ళకేంవచ్చిందీ ? ఇలా యేటలు తగ్గిపోతుంటే అమ్మోరికి కోపం రాదా ఏంటి? ఆపైన మన పనేం కావాలి ? వాళ్ళ సంగతి తేల్చాలి" సరే పదండి అవతల యేట ముహూర్తం మించి పోతోంది ." విసుగ్గా

గోవిందరెడ్డి తన అనుచరులతో అమ్మవారిగుడి వైపు చరచరా నడక సాగించాడు

ప్రతి యేడు నర్సిపురం అమ్మవారి సంబరాలు విజయ దశమికి ఘనంగా చేస్తారు ఆ వూరి వారే కాకుండా పరిసర గ్రామాల వారు కూడా నర్సిపురం దుర్గమ్మ సంబరాల్లో పాల్గొని యేటపోతులు బలి ఇస్తారు.

అది ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా చివరిలో ఉండే మారు మూల కొండ ప్రాంతం, నాగరికత, సంస్కృతి పూర్తిగా అబ్బని ఆ పల్లె ప్రాంత ప్రజలకు గోవిందరెడ్డి పెనకాపు

ఆయన మాట నర్సిపురం గ్రామస్థులకే కాక పరిసర గ్రామ ప్రజలకు వేదవాక్కు

నర్సిపురం దుర్గమ్మవారి ఉత్సవాలు ప్రతి యేడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది

స్తోమతుబట్టి ఇంటింటికి బియ్యం, డబ్బు, కట్టెలు, చందాలు వసూలు చేస్తారు దాంతో అమ్మవారి సంబరాలు ఘనంగా జరిపిస్తారు సంబరాలకు వచ్చేవారందరకు ఉచిత భోజనం పెడతారు ఇదంతా గోవిందరెడ్డి ఘనతే అని ప్రజలు వేనోళ్ళ చెప్పుకుంటారు

అమ్మవారికి మేకలు, గొర్రెలు, కోళ్ళు, పావురాళ్ళు, మారుపు చేపలు బలి ఇస్తారు అలా బలిఇచ్చే ప్రతి ప్రాణికి నూటపదార్లు అర్ధ నూట పదార్లు గోవిందరెడ్డికి బలి సుంకంగా సమర్పించుకుంటారు ఈ రివాజు అనవాయితీగా జరుగుతూ ఉండటంతో ఎందుకు ఈ బలి సుంకం కట్టాలి ? అనేది అడిగే ప్రసక్తి లేదు

బలిఇచ్చిన ప్రాణుల మాంసం కూడా తమ శక్తికొలది గోవిందరెడ్డికి వాటా వెళ్ళాల్సిందే అలా జరుగని యేట యేటే కాదు సరికదా గోవిందరెడ్డి ఆగ్రహానికి గురియై కష్టాల పాలౌతూ ఉంటారు

మకుటంలేని మహారాజులా ఛలామణి అయ్యే గోవిందరెడ్డి ప్రజలకు చేసే ఉపకారం ఏమిటో. ? ఎవరికీ అర్ధంకాదు అలా తెలుసుకునే హక్కు ఎవరికీ లేదు

ఐదు రోజులుగా జరుగుతున్న నర్సిపురం దుర్గమ్మ సంబరాలు ఆ దినం ఆఖరి రోజు ఆ దినం అమ్మవారికి పశువులు బలిఇచ్చి తృప్తి పఱచే దినం

ఆ దినం కనీసం పది బస్తాల బియ్యం ఉడికింది అరిసెలు, పొంగడాలు, గారెలు అన్నం రాశిగా పోసి దానిపై ఈ పిండి వంటలన్నీ తాల్చారు దానిపై త్రిశూలం గుచ్చి శూలానికి ఒక నిమ్మపండు గుచ్చారు దాసుడు మంత్రాలు చదువుతుండగా ఆ కుంభరాశిని అమ్మవారి అవతారంగా తలచి తన్మయత్వంతో మొక్కుబడులు తీర్చటం మొదలు పెట్టారు ప్రజలు

కుంభం దగ్గర చేరిన గోవిందరెడ్డి అక్కడే వరుసగా కట్టిన బలి పశువులను చూసి తృప్తిగా మీసం మెలేశాడు

బజాలు మిరుమిట్లు గొలుపగా మొదటగా పెద్దినాయుడు తన వంకం పోతు పొట్టేలును బలి పశువుగా అమ్మవారి కుంభం దగ్గరకు తెచ్చాడు

పెద్దినాయుడు పెద్దరికపు హోదాతో గోవిందరెడ్డికి పొందూరు పంచెల చాపుతో నూట పదారు రూపాయిలు ఇచ్చి నమస్కరించాడు

తృప్తిగా తల పంకించి పెద్దినాయుడు ఇచ్చిన కానుక గ్రహించి "బలి ప్రారంభించండి!" అన్నాడు గోవిందరెడ్డి

చాకలి సోములు తళతళ మెరిసే పదునైన కత్తితో జంతువులను బలిచేస్తున్నాడు

పశుమేధం ప్రారంభం అయినప్పటి నుండి గోవిందరెడ్డి పొడుగాటి జేబులు నిండుతున్నాయి

నర్సిరెడ్డి మేకపోతును బలికి సిద్ధం చేసాడు

"కొదం చిన్నది తెచ్చావేం నర్సి. ?" అడిగాడు గోవిందరెడ్డి

"డబ్బు ఉన్నంతలో ఈ కొదం తెచ్చాను దొరా !" వినయంగా చెప్పాడు నర్సిరెడ్డి

సోములు వేసే ఒకే వేటుకు తెగిపడుతున్నాయి బలి పశువుల తలలు రక్తం అమ్మవారి కుంభంపై చిమ్మబడుతోంది అమ్మవారు తృప్తి పడుతున్నట్లు గోవిందరెడ్డి తృప్తిగా మీసం మెలేస్తున్నాడు

భక్తి ప్రపత్తులలో అమ్మవారి రాశి ముందు సాగిలపడి మొక్కులు తీరుస్తు

## కొండవలస శ్రీనివాసరావు

న్నారు ప్రజలు

చిత్ర విచిత్ర వేషాలతో డప్పు వాద్యాలకు లయబద్ధంగా రెచ్చిపోయి ఆడుతున్నారు కొందరు.

రాత్రి తొమ్మిది గంటలు అయింది అంజలాపురం రాజయ్య తన మేకపోతును బలికి సిద్ధం చేసాడు రాజయ్య కొడుకు మల్లయ్య మేకపోతుపై పశుపునీళ్ళు జల్లి కుంకం బొట్టు పెట్టారు

రాజయ్య చేతులు దులుపుకుంటూ వినయంగా గోవిందరెడ్డి దగ్గరకు వెళ్ళాడు

"రా, రాజయ్యా " సాదరంగా అన్నాడు గోవిందరెడ్డి.

"చిత్తం దొరా. ! మేకపోతు కొనగా మిగిలింది ఈ డబ్బు కాస్త కొరదాగా ఉంది తమరు కనికరిస్తే అమ్మవారి మొక్కు తీర్చుకుంటాము." రాజయ్య డబ్బు గోవిందరెడ్డి చేతిలో పెట్టాడు.

గోవిందరెడ్డి డబ్బు లెక్కచూడగా ఏడు పది రూపాయలు ఉన్నాయి.

"ఇదేమిటి రాజయ్యా డబ్బులు తక్కువ చేశావ్. పూర్తిగా ఇచ్చుకో "

"మూడు పదులు చాలదు దొరా రెండు రోజుల్లో ఆ కొరత డబ్బు ఇచ్చుకుంటాను. నా మొక్కుబడి చెల్లించుకోనీ దొరా ." వినయంగా అడిగాడు రాజయ్య గోవిందరెడ్డి భృకుటి కోపంతో ముడిపడింది

"అలా వీల్లేదు రాజయ్యా. బలిసుంకం పూర్తిగా చెల్లించాల్సిందే అమ్మవారు తృప్తి పడాలంటే ముందు బలిసుంకం పూర్తిగా చెల్లించు ." అన్నాడు గోవిందరెడ్డి

మీ కాలొట్టుకుంటాను నా మాట నమ్మండి రేపీపాటికి మీ డబ్బు పువ్వుల్లో పెట్టి ఇచ్చుకుంటాను బలికి ఆటంకపర్చకండి గోవిందరెడ్డి పాదాలపై చేతులాన్చాడు రాజయ్య

"పువ్వులు నాకెందుకు రాజయ్యా పువ్వులు అమ్మవారి చెవిన పెట్టి డబ్బులు నాకు ఇచ్చుకో.. లేకపోతే నీ కొదంతోలుకపో. " అన్నాడు గోవిందరెడ్డి.

"అంత మాట అనకండి దొరా బలికి తెచ్చిన కొదం వెనక్కు తిరిగి తీసుకపోతే అశుభం నన్ను కనికరించుదొరా కళ్ళ వీ ళ్ళ పర్యంత మయ్యాడు రాజయ్య "

"వీల్లేదంటే నీక్కాదూ అవతల మిగి[illegible]ష శారి యేట్లకు ఆలస్య మౌతోంది లే



లే " అంటూ చేతులు అన్చిన రాజయ్యను కాలితో ఒక్క తోపు తోసాడు గోవిందరెడ్డి

బక్కపలుసగావున్న రాజయ్య బోర్లాపడ్డాడు

"అయ్యా.." అంటూ మల్లయ్య తండ్రిని లేవనెత్తాడు.

రాజయ్య పొట్టమీద చేతులు పైని గీరుకొని రక్తం వస్తోంది

తలపాగా గుడ్డతీసి తండ్రి గాయాన్ని నెమ్మదిగా వత్తుతున్నాడు మల్లయ్య.

ఇంతలో పవరు కట్టయింది విద్యుద్దీపకాంతులతో పట్టపగలుగా వెలుగొందిన ఆ ప్రదేశం క్షణంలో చిమ్మ చీకట్లు కమ్మింది

కళ్ళు బైర్లు కమ్మినట్టయి ప్రజలకు ఏదీ కన్పించలేదు

"అమ్మా. !" భూమి దద్దరిల్లేటట్టు ఓ గావుకేక వినిపించింది

ఆ కేక భయం గొలుపగా ప్రజలంతా ఏమైందో అనే భయంతో చెల్లా చెదురై ఎవరికి వారే పరుగెత్తసాగారు.

అమ్మా ! అనే ఆర్తనాదంతో పాటు చిక్కని వేడి రక్తం అక్కడి వారందరిపై చిమ్మింది

"ఏమైందీ ?"

"ఎవరు బలిపశువు వేశారీ చీకట్లో ?"

ఇంకెవరు ఆ రాజిగాడే బలి పశువేసుంటాడు ఆ చీకట్లో ఎవరికి తోచి నట్లు వారు అనుకుంటున్నారు

కళ్ళు జిగేలుమనేలా మెరుపువంటి విద్యుద్దీపాలు వెలిగాయి

"అయ్యో దొరా...!"

"దొర బలి అయిపోనారు...."

గగ్గోలు మొదలైంది.

త్రొక్కిసలాట మొదలైంది.

పిల్లలు పెద్దలు ఒకరి కొకరు త్రోసుకుంటూ గగ్గోలు పెడుతూ పరుగెడుతున్నారు.

గోవిందరెడ్డి తలతెగి మొండానికి దూరంగా అమ్మవారి కుంభానికి దగ్గరగా పడి ఉంది

క్షణంలో జరిగిన ఈ దారుణానికి ప్రజలు ఆశ్చర్యంతో, మరి భయంతో దొర బలైపోనారు అంటూ గగ్గోలు పెడుతున్నారు

"ఎలా జరిగిందో బలి...?"

"ఎవరు చేశారీ పని....?"

దొరని ఎవరు చంపారు ?

ప్రతి ఒక్కరూ ఇవే ప్రశ్నలతో దిక్కులు చూడసాగేరు

అంత మందిలోనూ, ఆశ్చర్యం భయం, ఏమీ లేకుండా తృప్తిగా నిట్టూర్పు వదిలాడు చాకలి సోములు. కొన్నేండ్ల క్రితం ఇదే అమ్మవారి సంబరాల్లో బలి సుంకం ఇచ్చుకోలేని సోములు తండ్రిని ఇదే గోవిందరెడ్డి బలి చేశాడు

సోములు తండ్రినే కాదు తన నెదిరించిన వారి నెందరినో బలిగొన్నాడు గోవిందరెడ్డి తన తండ్రిని బలిగొన్న గోవిందరెడ్డిపై ఆనాటి నుండి పగగొన్నాడు సోములు. ఈ పశు మేధంతో పాటు సాగుతున్న నరమేధాన్ని ఆపాలి అనుకున్నాడు సోములు.

గోవిందరెడ్డితో మంచిగా నటిస్తూ అమ్మవారి సంబరాల్లో పశువులను నరికే కిరాతక వృత్తి చేపట్టాడు సోములు

ఇంత వరకూ కొన్ని వందల పశువులను బలిఇచ్చాడు గానీ అనుకున్న బలి జరుగనందుకు సోములుకు తృప్తి లభించలేదు అదను కోసం ఎదురు చూస్తున్న సోములు ఇప్పడీ అదను మంచి అవకాశంగా తీసుకున్నాడు

తనేమైనా ఫరవాలేదు కానీ అన్యాయంగా నరమేధం సాగిస్తున్న గోవిందరెడ్డిని చంపాలన్నదే ధ్యేయం గల సోములు గోవిందరెడ్డిని అమ్మవారికి బలి పశువును చేసాడు


## ANDHRA SACHITRA VARA PATRIKA
(Weekly)

# ADVERTISEMENT TARIFF

Effective from 01-08-1989

**(ALL FLAT RATES)**

| | | | |
|---|---|---|---|
| INSIDE FULL PAGE (B & W) | Rs 3,200 00 | BACK COVER (MULTI COLOUR) | Rs 10,000 00 |
| INSIDE HALF PAGE " | Rs 1,650 00 | SECOND/THIRD COVERS (B & W) | Rs 4,000 00 |
| INSIDE QUARTER PAGE " | Rs 825 00 | CENTRE SPREAD (MULTI COLOUR) | Rs 12,000 00 |
| INSIDE FULL PAGE (MULTI COLOUR) | Rs 6,000 00 | DOUBLE SPREAD (B & W) | Rs 6,500 00 |
| Opening Page/Specified Position | 15% Extra | Box No Charges | Rs 8/- Extra |
| Bleed Size | 15% Extra | Classified advertisement minimum | |

space acceptable 5 Cm x 1 Col Flat Rate Rs 250/-

TECHNICAL DATA

| | | | |
|---|---|---|---|
| Overall/Bleed Size | 27 Cm | x | 20 Cm |
| Full Page | 23 Cm | x | 17 Cm |
| Quarter Page | 11 5 Cm | x | 8 5 Cm |
| Quarter Page Horizontal | 6 Cm | x | 17 Cm |
| Half Page Vertical | 23 Cm | x | 8 5 Cm |
| Half Page Horizontal | 11 5 Cm | x | 17 Cm |

**LAST DATE FOR ACCEPTANCE OF MATERALS**

For Black & White 30 days, for Colour 40 days before the date of Publication

**DAY OF PUBLICATION** **FRIDAY**